క్లుప్తంగా

జేసీఎస్ మండల కన్వీనర్‌గా ఉమామహేశ్వరరావు



వంగర: జేసీఎస్ మండల కన్వీనర్‌గా వైస్ ఎంపీపీ కిమిడి ఉమామహేశ్వరరావును పార్టీ అధిష్టానం నియమించినట్లు పార్టీ మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు, ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ తెలిపారు. గురువారం వంగరలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్(ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమంలో వారు ఈ ప్రకటన వెల్లడించారు. జేసీఎస్ మండల కన్వీనర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

రూ.1.15 కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణం



స్టేడియం నిర్మాణ శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: స్థానిక పట్టణంలోని ఐటీఐ కాలనీ పక్కన ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు గురువారం శంకుస్థాపన చేశారు. రూ.1.15 కోట్ల వ్యయంతో చేపట్టే ఈ నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, వైస్ చైర్మన్లు మురళి, రమాదేవి, వైఎస్సార్ సీపీ నేత ఎస్.వేణుగోపాలనాయుడు, మున్సిపల్ కమిషనర్ ఎస్. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఓటుహక్కు నమోదు చేసుకోవాలి



ఓటరు దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీవో సాయిశ్రీ

బొబ్బిలి: అర్హులైన యువతీ యువకులంతా ఓటుహక్కు నమోదు చేసుకోవాలని ఆర్డీవో ఎ.సాయిశ్రీ సూచించారు. గురువారం స్థానిక ట్రిపుల్ ఎస్ డిగ్రీ కాలేజీలో స్వీప్ ఆధ్వర్యంలో ఓటుహక్కు నమోదుపై అవగాహన కల్పించారు. 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారంతా ఓటుహక్కు దరఖాస్తులు సమర్పించి, ఓటుహక్కు పొందాలని తెలిపారు. కళాశాల వ్యవస్థాపకుడు రౌతు రామ్మూర్తినాయుడు, కరస్పాండెంట్ వాసుదేవరావు, ప్రిన్సిపాల్ మోహనరావు కలిసి ఆర్డీవోను సత్కరించారు. కార్యక్రమంలో తహసీల్దారు డి.రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దిశ యాప్‌తో మహిళలకు భద్రత



దిశ యాప్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ శ్రీనివాసరావు

రేగిడి: దిశ యాప్‌తో బాలికలు, మహిళలకు భద్రత కలుగుతుందని ఎస్‌ఐ ఇ.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని అంబఖండి గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలలో దిశ యాప్‌పై గురువారం అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ స్మార్ట్‌ఫోన్లలో దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఆపద సమయంలో యాప్‌ను ఆశ్రయిస్తే రక్షణ పొందవచ్చన్నారు. అనంతరం గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌లను వివరించి, జాగ్రత్తగా ఉండాలని విద్యార్థినులకు తెలిపారు.

చెస్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



చెస్ ఎంపిక పోటీల్లో నిమగ్నమైన విద్యార్థులు

బొబ్బిలి: మండలంలోని జ్యోతీరావ్ పూలే గురుకుల పాఠశాలలో రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక గురువారం చేపట్టారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో బాలురు, బాలికలకు సంబంధించిన ఎంపికల్లో ఎంపికైన వారంతా ఈ నెల 11, 12వ తేదీల్లో విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపాల్ గుణుపూరు పురుషోది తెలిపారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

తెర్లాం: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని తహసీల్దారు బి.రత్నకుమార్ కోరారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో గ్రంథాలయ వారోత్సవాలకు సంబంధించి, రూపొందించిన వాల్‌పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ నెల 14 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో నిర్వహించాల్సిన కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.

జగనే మళ్లీ మళ్లీ సీఎం కావాలి

వై ఏపీ నీడ్స్ జగన్(ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమంతో గ్రామాలు జై జగన్, జై వైఎస్సార్ సీపీ నినాదాలతో హోరెత్తాయి. ప్రజలకు జగనన్న ప్రభుత్వం చేసిన మేలును వివరించడమే లక్ష్యంగా గురువారం చేపట్టిన ఈ కార్యక్రమంలో నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని నేతలు వివరించారు. సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన పార్టీ జెండాలు, సంక్షేమ పథకాల బోర్డులు ఆవిష్కరించారు. గతంలోని టీడీపీ పాలనకు, ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలని, మేలు జరిిందంటేనే వచ్చే ఎన్నికల్లో ఓటువేసి, గెలిపించాలని కోరారు. ఏ ఇంటికి వెళ్లినా, ఎవరినడిగినా జగనే మళ్లీ మళ్లీ సీఎంగా కావాలని కోరుకుంటుండడం పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నింపింది.

– బొబ్బిలి, రాజాం సాక్షి నెట్‌వర్క్.



రాజాం సిటీ: కంచరాంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంబాల జోగులు



తెర్లాం-1 సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు



బాడంగి సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డు ఏర్పాటు వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు



రాజాం: సత్యన్నారాయణపురం వార్డు సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు



బొబ్బిలి: పారాదిలో సంక్షేమ పథకాల బోర్డు ఏర్పాటు వద్ద ఎంపీపీ లక్ష్మీవేణుగోపాలనాయుడు తదితరులు



రేగిడిలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ విక్రాంత్, తదితరులు



రామభద్రపురం సచివాలయం-1 వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ లక్ష్మణరావు, జెడ్పీటీసీ సరస్వతి



వంగర: మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సురేష్‌ముఖర్జీ, పార్టీ కన్వీనర్ సుదర్శనరావు



సంతకవిటిలో సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డు ఏర్పాటులో ఎమ్మెల్యే జోగులు, ప్రజాప్రతినిధులు, అధికారులు



మెంటాడ: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ సన్యాసినాయుడు



వంగర: కార్యక్రమానికి హాజరైన పార్టీ కార్యకర్తలు



బొబ్బిలిలోని సంఘం వీధి సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి

న్యాయసేవలపై అవగాహన పెంచుకోవాలి

రాజాం సిటీ: ప్రతీ విద్యార్థి పాఠశాల స్థాయి నుంచే విద్యపై దృష్టిసారించడంతో పాటు న్యాయసేవలపై అవగాహన పెంచుకోవాలి సీనియర్ సివిల్ జడ్జి ఎం.బాబు సూచించారు. జాతీయ న్యాయసేవా దినోత్సవం సందర్భంగా స్థానిక రంగుముద్రి డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ద్వారా జీవితంలో ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చని, న్యాయసేవలు పొందే విధానం, న్యాయసేవల కోసం దరఖాస్తు చేసుకోవడం వంటి విషయాలను వివరించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి పీఎస్‌వీబీ కృష్ణసాయితేజ, న్యాయవాదులు ఎం.శ్రీనివాసరావు, బి.కాశి, ఎస్‌ఐ పి.నీలావతి, ప్రిన్సిపాల్ సత్యనారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి బాబు

ఆక్రమణకు గురైన భూమి పరిశీలన



ఆక్రమణలపై వివరాలు సేకరిస్తున్న రెవెన్యూ అధికారులు

రేగిడి: మండలంలోని సోమరాజుపేటలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని ఆర్‌ఐ ఎం.రేవతి, వీఆర్వో హెచ్.హరితారాణి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు గ్రామ సమీపంలోని అంబఖండి కూడలి వద్ద సర్వే నంబరు 159-2లో ఉన్న భూమి ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. గతంలో ఇక్కడ రైతుల పంట పొలాలకు రస్తా ఉండేదని, ఈ రస్తా ప్రస్తుతం ఆక్రమణకు గురికావడంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ ప్రతినిధి సవలాపురపు రమేష్ నాయుడు ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ అధికారులు గ్రామానికి చేరుకుని, రికార్డులు, భూమిని సరిచూశారు. ఆక్రమణలు తొలగించాలని ఆక్రమణదారులను ఆదేశించారు.

రూ.1.80 కోట్లతో బస్‌స్టేషన్ నిర్మాణం



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న వైఎస్సార్ సీపీ నేత శ్రీనివాసరావు

రాజాం: స్థానిక ఆర్టీసీ బస్‌స్టేషన్ నిర్మాణ పనులను వైఎస్సార్ సీపీ సీనియర్ నేత కుప్పిలి శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. కాంట్రాక్టరుతో పాటు ఆర్టీసీ అధికారుల వద్ద పనులు జరుగుతున్న తీరు, పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల్లో నాణ్యతపై ఆరాతీసి, సంతృప్తి వ్యక్తంచేశారు. వైఎస్సార్ సీపీ హయాంలో మాత్రమే రాజాంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇప్పుడు రూ.1.80 కోట్ల వ్యయంతో ఆధునిక హంగులతో ఆర్టీసీ బస్‌స్టేషన్ నిర్మాణం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టరు శ్రీనివాసరావు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి ఆర్థికసాయం

రాజాం సిటీ: మున్సిపాలిటీ పరిధిలోని కొండంపేటలో నిర్మిస్తున్న అనాథ వృద్ధాశ్రమానికి దాతలు ఆర్థికసాయం అందిస్తున్నారు. ఏపీజీవీబీ విశ్రాంత మేనేజర్ జానేష్, విశ్రాంత్ డీఈవో విమలకుమారి రూ.20 వేలను ఆశ్రమ నిర్వాహకులు పి.శ్రీనివాస్‌కు గురువారం అందజేశారు. ప్రస్తుతం ఆశ్రమం పనులు 70 శాతం మేర పూర్తయ్యాయని, దాతలు సహకరిస్తే మిగిలిన పనులు కూడా పూర్తవుతాయన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న దాతలు

దివ్యాంగ విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

రామభద్రపురం: స్థానిక భవిత కేంద్రంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు చేతులమీదుగా ప్రభుత్వం పంపిణీ చేసిన ట్యాబ్‌లను దివ్యాంగ విద్యార్థులకు గురువారం అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ శారీరక అంగవైకల్యంతో బాధపడుతూ తోటిపిల్లలతో సమానంగా చదువుకోలేక తల్లడిల్లే చిన్నారుల బంగారు భవిత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందన్నారు. దివ్యాంగ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలనే సదుద్దేశ్యంతోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి డిజిటల్ విద్యాబోధనను ప్రోత్సహిస్తున్నారన్నారు. పాఠశాలల్లోని సాధారణ విద్యార్థులతో సమానంగా ప్రత్యేకావసరాలు గల పిల్లలను సాంకేతికంగా తీర్చిదిద్దేందుకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ఈ ట్యాబ్‌లను ఇవ్వడం జరుగుతోందన్నారు. ఐఈఆర్టీలతో వారికి అవసరమైన విద్యాబోధన చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమామణి, ఎంఈవో తిరుమలప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం: స్థానిక భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈవో జె.త్రినాథరావు, తెర్లాం స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్, తెర్లాం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ విజన్-2025లో భాగంగా భవిత కేంద్రంలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం ట్యాబ్‌లను అందజేస్తోందని, వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు.



తెర్లాం: దివ్యాంగ విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంఈవో త్రినాథరావు, తదితరులు

రాజాం సిటీ: విజన్-2025లో భాగంగా స్థానిక భవిత కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు(దివ్యాంగ విద్యార్థులు)కు ఎంఈవోలు పి.ప్రవీణ్‌కుమార్, వై.దుర్గారావు చేతులమీదుగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. మండలంలోని మూడు పాఠశాలలకు చెందిన వినికిడి, దృష్టిలోపం ఉన్న తొమ్మిది మంది విద్యార్థులకు వీటిని ప్రభుత్వం అందించడం జరిగిందని ఎంఈవోలు తెలిపారు. ట్యాబ్‌లు అందుకున్న వారిలో రాజాం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు, డోలపేట జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు, కంచరాం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఉన్నారు.



రామభద్రపురం: దివ్యాంగ విద్యార్థికి ట్యాబ్ అందజేస్తున్న ఎంపీపీ లక్ష్మణరావు, ఎంపీడీవో రమామణి



రాజాం సిటీ: విద్యార్థినికి ట్యాబ్ అందిస్తున్న ఎంఈవో దుర్గారావు

జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం

రాజాం: రాష్ట్ర ప్రభుత్వం గ్రామగ్రామాన నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. స్థానిక మండల పరిధిలోని కొండంపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని, అన్ని వర్గాల ప్రజలు అన్ని రకాలుగా బాగుండాలన్నదే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తపన అని అన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతీ పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందుతోందన్నారు. అంతేకాకుండా గ్రామాల్లోని వెల్‌నెస్ సెంటర్లు, ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా ఇంటి వద్దకే వైద్యసేవలు అందుతున్నాయన్నారు. అనంతరం పలువురు రోగులకు మందుల కిట్లు పంపిణీ చేసి, సకాలంలో రోగులకు వైద్యసేవలు అందేలా చూడాలని వైద్యారోగ్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాజాం టౌన్ కన్వీనర్ పి.శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: స్థానిక పట్టణంలోని తారకరామా కాలనీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు మాట్లాడుతూ ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. శిబిరానికి వచ్చే వారికి మెరుగైన వైద్యసేవలు అందించి, ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని కోరారు. అనంతరం పలువురు రోగులకు మందుల కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



రాజాం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో రక్త పరీక్ష చేయించుకుంటున్న ఎమ్మెల్యే కంబాల జోగులు



బొబ్బిలి: మందుల కిట్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ మురళీకృష్ణారావు

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు

బాడంగి: రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని గజరాయునివలస గ్రామంలో గురువారం పర్యటించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు సాదరస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చిన చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉండగా, గ్రామంలో రూ.45 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, కాసేపు మాట్లాడారు. అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజలు బాగుండాలన్నదే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తపన అని, అందుకే ఆయన పాలనలో అనేక సంస్కరణలు చేపడుతున్నారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలకు దేశ వ్యాప్తంగా మంచి పేరుందన్నారు. సచివాలయాల ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు, పథకాలు అందుతున్నాయన్నారు. ఒకప్పుడు రేషన్ కార్డు, ఆధార్‌కార్డు కావాలన్నా మండల కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు అలా లేదని, సచివాలయంలో దరఖాస్తు చేసుకున్న రెండు, మూడు రోజుల్లో కావాల్సిన ధ్రువపత్రం చేతికందుతోందన్నారు. అర్హతే ప్రామాణికంగా, కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న సర్కారు అన్నారు. ప్రతీ సచివాలయం పరిధిలో ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు రూ.20 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రభుత్వ చర్యలతో ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఇదే సంక్షేమ పాలన కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లోనూ మళ్లీ వైఎస్సార్ సీపీనే ఆదరించి, ఆశీర్వదించాలని, మరోసారి సీఎం జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పి.రామారావు, పార్టీ మండల అధ్యక్షుడు బి.వెంకటనాయుడు, పార్టీ నేత ఎస్.వేణుగోపాలనాయుడు, జేసీఎస్ కన్వీనర్ శంకరరావు, ఎంపీడీవో ఆంజనేయులు, తహసీల్దారు అజు రఫీజాన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం అమలు చేసిన పథకాలను చదివి వినిపిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

సంతకవిటి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్‌మోహన్‌రావు అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు నేరుగా ప్రజల వద్దకు వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పి.శంఖరరావు, ఎంపీడీవో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ జగన్‌మోహన్‌రావు

సంక్షిప్తంగా...

నవధాన్యాల సాగుపై అవగాహన

రేగిడి: మండలంలోని ఉప్పర్నాయుడువలస, చాటాయివలస గ్రామాల్లో నవధాన్యాల సాగుపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం టీఎంటీ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ రానున్న రబీ సీజన్‌లో రైతులు సాగు చేసే అపరాల పంటల్లో నవధన్యాలను అంతరపంటగా సాగు చేసుకుంటే మంచి లాభాలు వస్తాయన్నారు. తోటకూర, గోంగూర, చిక్కుడు, జొన్న, సజ్జ, రాగి తదితర విత్తనాలను పంటల్లో వేయాలని సూచించారు. ఒకే దఫా రెండు నుంచి మూడు రకాల పంటల దిగుబడి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఐసీఆర్‌పీలు పి. తవిటినాయుడు, రమణ, సింహాచలం, సర్పంచ్ కె.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యనందించాలి

వంగర: విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని ఎంఈవోలు కె.ప్రవీణ్‌కుమార్, వై.దుర్గారావు సూచించారు. గురువారం స్థానిక ఎంఆర్‌సీలో ప్రధానోపాధ్యాయులతో సమావేశమైన వారు పాఠశాలల అకడమిక్ అంశాలు, నాడు-నేడు పనుల నిర్వహణ, జగనన్న గోరుముద్ద పథకం అమలుపై సమీక్షించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని, పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమయ్యే మౌలిక సదుపాయాలు కల్పించాలని, రుచి, శుచికరమైన భోజనం మధ్యాహ్నం పెట్టాలని తెలిపారు.

నిబంధనలు పాటించకుంటే దుకాణాలు సీజ్

బొబ్బిలి: బాణసంచా విక్రయాల్లో నిబంధనలు పాటించపోతే దుకాణాలు సీజ్ చేస్తామని తహసీల్దారు డోల రాజేశ్వరరావు హెచ్చరించారు. స్థానిక పట్టణంలో బాణసంచా విక్రేతలతో గురువారం సమావేశమైన ఆయన నిబంధనల ప్రకారం దీపావళి మందుగుండు సామగ్రి అమ్మాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు.

ధాన్యం వాహనాలకు జీపీఎస్ తప్పనిసరి

బొబ్బిలి: రైతు భరోసా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోళ్లపై స్థానిక పట్టణంలోని శ్రీకళాభారతిలో టెక్నికల్ అసిస్టెంట్లు, వీఏఏలకు గురువారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కె. మీనాకుమారి మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా చేపట్టాలని సూచించారు. రైతులు తరలించే ధాన్యం వాహనాలకు జీపీఎస్ పరికరాలు తప్పనిసరిగా ఉండాలని, దీని కోసం జిల్లా వ్యాప్తంగా 800 పరికరాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రంగుమారిన, తడిసిన, ముక్కయిన ధాన్యాన్ని తీసుకోవద్దన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ ఎం.శ్యామసుందరరావు తదితరులు పాల్గొన్నారు.

నగదు రహిత లావాదేవీలపై దృష్టిసారించాలి

రాజాం సిటీ: మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో నగదు రహిత లావాదేవీలపై దృష్టిసారించాలని ఎంపీడీవో బాసూరి శంకరరావు సూచించారు. గురువారం మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులకు నగదు రహిత లావాదేవీలపై పలు సూచనలు చేశారు. అనంతరం 3 వేల జనాభా దాటిన పంచాయతీలకు పీవోఎస్ మిషన్లు, 3 వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలకు క్యూఆర్ కోడ్ కిట్లను అందించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.